మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

గురువారం 13 ఫిబ్రవరి 2025 పేజీలు 8

# పంచాయితీ ఎన్నికలకు అధికారులు సన్నద్ధంగా ఉండాలి

## - కలెక్టర్ సిక్తా పట్నాయక్




**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా అధికారులు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. రిటర్నింగ్ అధికారులు,స్టేజ్ 1,2 సహాయ రిటర్నింగ్ అధికారులకు జిల్లా కేంద్రంలోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ సింగారం లో బుధవారం మొదటి దశ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ ప్రకటనను అనుసరిస్తూ ఆర్.ఓలు నోటిఫికేషన్ జారీ చేసి, ఆ రోజు నుండే సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల ఎన్నిక కోసం నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా ఉండే గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ముందుగానే ఎంపిక చేసుకుని, నోటిఫికేషన్ లో స్పష్టంగా వివరాలను పొందుపర్చాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. సమయ పాలనను పక్కాగా పాటిస్తూ, నామినేషన్ల స్వీకరణ కేంద్రం గదిలో తప్పనిసరిగా గోడ గడియారం అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులతో పాటు వారి ప్రతిపాదకులు స్థానికులేనా అన్నది ఓటరు జాబితా ఆధారంగా నిర్ధారణ చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా నామినేషన్ల ఉపసంహరణ కోసం అభ్యర్థులు కాకుండా, వారి తరపున ప్రతిపాదకులు వచ్చిన సమయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే ఉపసంహరణకు అనుమతించాలని కలెక్టర్ సూచించారు. బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థుల పేర్లను అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాల్సి ఉంటుందని, ఓటరు జాబితాలోని పేరును అక్షరక్రమం కోసం పరిగణలోకి తీసుకుంటే ఇబ్బందులు తలెత్తేందుకు ఆస్కారం ఉండదని తెలిపారు. అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామినేషన్ల దరఖాస్తులను తప్పనిసరిగా పరిశీలించాలని, వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుండి ప్రతి రోజు త్వరితగతిన డైలీ రిపోర్టును పంపించాలని, సంబంధిత వెబ్ సైట్లో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ చివరి సమయంలో, విత్ డ్రా సమయాల్లో వీడియో చిత్రీకరణ చేయిస్తే, తగిన ఆధారాలుగా ఉపయోగపడతాయని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా పక్కాగా జరిగితే, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సజావుగా జరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నోటిఫికేషన్ జారీ,

మిగతా 2లో

- జడ్చర్ల సిఐతోపాటు పలు మండలాల ఎస్ఐల మార్పు
- లేఖల వ్యవహారమే కారణమా..?

# అంతు పట్టని ఆకస్మిక బదిలీలు

**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల పట్టణ సీఐతో పాటు ఇదే నియోజకవర్గ పరిధిలోని పలు మండలాల ఎస్ఐల ఆకస్మిక బదిలీలు జడ్చర్లలో చర్చనీయాంశంగా మారింది. మొన్నటికి మొన్న పట్టణ సీఐ ఆదిరెడ్డిని జడ్చర్ల నుండి ట్రాన్స్ఫర్ చేసి ఆయన స్థానంలో ఉమ్మడి జిల్లాకు చెందిన కమలాకర్‌కు జడ్చర్ల పట్టణ సిఐగా పోస్టింగ్ ఇవ్వడం జరిగింది. ఇది జరిగి 24 గంటలు గడవకముందే ఇదే నియోజకవర్గ పరిధిలోని పలు మండలాల్లో పనిచేస్తున్న ఎస్సైల బదిలీలు అంటూ వార్త సోషల్ మీడియా లో చెక్కర్లు కొట్టడం తో ఇంతకు ఏం జరుగుతోంది అనే ఆసక్తి సర్వత్రా



2లో

# పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కాంగ్రెస్ ఘనత

## - దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



**అడ్డాకుల, మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు కల్పించిన ఘనత కాంగ్రెస్ కు దక్కిందని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం అడ్డాకుల మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేసిన సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిందని, పాఠశాలలో మౌలిక వసతులను పట్టించుకోలేదని, టీచర్ల నియామకాలను చేపట్టలేదని, విద్యాశాఖకు నిధులు కేటాయించలేదని బీఆర్ఎస్ ప్రభుత్వ తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా విద్యాశాఖకు అధిక నిధులు కేటాయించడంతో పాటు 11,062 టీచర్ పోస్టులు భర్తీ చేశామని, 15 ఏళ్ల తర్వాతసుమారు 19,000 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించామని అన్నారు. స్కూలు ప్రారంభమైన మొదటి వారంలోనే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ చేశామని, పదేళ్లలో ఎన్నడు లేని విధంగా విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచామని గుర్తు చేశారు. దేవరకద్ర నియోజకవర్గంలో పదేళ్లు అధికారంలో ఉండి,

మిగతా 2లో

# ఆర్అండ్ఆర్ సెంటర్ సమస్యలపై ఎమ్మెల్యేను నిలదీత

## - అంబేద్కర్ యువజన సంఘం నాయకులు

**రేవల్లి మేజర్‌న్యూస్:** అసెంబ్లీ ఎన్నికల కన్నా ముందు దాదాపు సంవత్సరం క్రితం ముంపు బాధిత గ్రామం బండరాయిపాకుల గ్రామాన్ని దత్తత తీసుకుంటానని మాయమాటలు చెప్పి ఎమ్మెల్యేగా గెలిచి అధికారంలోకి వచ్చిన వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఇంతవరకు ఆర్అండ్ఆర్ సెంటర్ బండరాయి పాకులలో కరెంటు సమస్య, ప్లాట్ల సమస్యలు నీటి సమస్యలు, ఖాళీ స్థలాల డబ్బులు, అన్ని అర్హతలు ఉండి ఫ్యామిలీ ప్యాకేజీ రానీ కుటుంబాల సమస్యలు ఇంతవరకు పట్టించుకోకుండా కాలయాపన చేస్తూ, ఎమ్మెల్యే బండరాయిపాకల ప్రజలను అవమానించారని గ్రామ బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మిద్దె నరసింహ, బుధవారం బండరాయి పాకుల గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేని నిలదీశారు, నరసింహ వెంట సంఘం నాయకులు మిద్దె మహేష్, మిద్దె శ్రీరాములు, మిద్దె రాములు, మిద్దె రామ్ చరణ్, పూర్ణ కంటి దేవేందర్, పూర్ణాకంటి మధు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి

## - బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**వెల్దండ, మేజర్‌న్యూస్:** గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం వెల్దండ మండల మండల కేంద్రం నుండి కంటోనీ పల్లి గ్రామానికి రూ. 4.5 కోట్లతో, రాచూర్ గ్రామానికి రూ. 5.2 కోట్లతో. పోతే పల్లి - లింగా రెడ్డి పల్లి- జూపల్లి గ్రామం వరకు రూ. 10.8 కోట్లతో .తిమ్మినోపల్లి గ్రామానికి రూ. 2.20 బీటీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంతాలకు బిట్టి రోడ్డు ఏర్పాటు చేయడం వల్లగ్రామాలకు రాకపోకలు సులువు అవుతాయన్నారు. బిటి రోడ్డు ఏర్పాటుతో గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తాయని, భూముల ధరలు పెరుగుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మట్టి రోడ్లతో ఇబ్బందులు పడ్డ ప్రజలకు వీటి రోడ్లు ఏర్పాటుతో ప్రయాణం మరింత సౌకర్యవంతంగా ఏర్పడుతుందన్నారు. గ్రామానికి ప్రయాణ సౌకర్యం మెరుగ్గా ఉన్నప్పుడే ఆ గ్రామాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం గ్రామీణ రోడ్లను నిర్మించేందుకు కృషి చేస్తుందన్నారు. మొదటి విడతలో దాదాపు నియోజకవర్గానికి కోట్ల రూపాయల నిధులు వెచ్చించి రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. మిగిలిన వాటిని భవిష్యత్తులో పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ బాలాజీ సింగ్, వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్,

మిగతా 2లో

## అంతు పట్టని ఆకస్మిక బదిలీలు

(మొదటి పేజీ తరువాయి)

నెలకొంది. జడ్చర్ల ఎస్సై శివానందం గౌడ్ రాజాపూర్‌కు బదిలీకాగా. రాజాపూర్ ఎస్సై కేతావత్ రవి మహబూబ్నగర్ విఆర్‌కు వెళ్తున్నాడు. ఇక వనపర్తి విఆర్ నుండి విజయ భాస్కర్ జడ్చర్ల ఎస్సైగా బదిలీపై వస్తుండటం గమనార్హం. ఇదిలా ఉండగా వారం రోజుల క్రితమే బాలనగర్ ఎస్సైగా లెనిన్ బాధ్యతలు తీసుకోవడం జరిగింది. ఇదంతా చూస్తుంటే స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డికి మావోయిస్టుల పేరుతో వస్తున్న బెదిరింపు లేఖల వ్యవహారంతో ఈ బదిలీలకు ఏదైనా సంబంధం ముడిపడి ఉందాఅనే గుసగుసలు వినిపిస్తున్నాయి. స్థానిక ఎమ్మెల్యే కను సన్ననాల్లోనే ఈ వ్యవహారమంతా కొనసాగుతోందా అనే చర్చ సాగుతోంది. ఎవరు వచ్చినా.. ఎవరు వెళ్లినా సామాన్య ప్రజలకు సేవలు అందించే దానికంటే ప్రజా ప్రతినిధుల సేవలో ఉండటానికే ఎక్కువ మక్కువ చూపుతారంటూ ఈ బదిలీలపై సెటైర్లు కూడా వినబడుతుండడం గమనార్హం. ఆ వచ్చేవాళ్ళు ప్రజాసేవకు అంకితం అవుతారా.. ప్రజా ప్రతినిధుల సేవలో మునిగిపోతారో వేచి చూడాలి.

## పంచాయితీ ఎన్నికలకు అధికారులు సన్నద్ధంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను సమర్ధవంతంగా నిర్వహించాలని ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలకు కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. ఈ శిక్షణ తరగతుల్లో ట్రైనీ కలెక్టర్ గరిమనరుల, అదనపు కలెక్టర్ బెన్ షాలం, జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ, జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజు, ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కాంగ్రెస్ ఘనత

(మొదటి పేజీ తరువాయి)

కనీసం డిగ్రీ కాలేజ్‌ను ఏర్పాటు చేయలేకపోయారని, కానీ తాము అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కాలేజ్ మంజూరు ఏర్పాటు చేశామని అన్నారు.విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా ఏకాగ్రతతో చదువుకోవాలని, పదవతరగతి లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరారు, ప్రభుత్వ పాఠశాలల్లోనే క్వాలిఫైడ్ టీచర్స్ ఉంటారని, విద్యార్థులకు మంచి విద్యాబోధన అందుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు, విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేలా, పాఠ్యపుస్తకాల నుండి క్యూఆర్ కోడ్ ద్వారా డిజిటల్ క్లాసులకు అనుసంధానమయ్యేలా నిపుణులైన అధ్యాపకులతో తన సొంత నిధులతో స్టడీ మెటీరియల్ తయారు చేయించడం జరిగిందని, ఈ స్టడీ మెటీరియల్ ను మండల విద్యార్థులతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని 10 తరగతి విద్యార్థులకు పంపిణీ చేస్తున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం ఎస్ డీ ఎఫ్ గ్రాండ్ ద్వారా మంజూరైన ఈద్గా కాంపౌండ్ వాల్ కు ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణానికి నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా ఐమాక్స్ లైట్లు ప్రారంభించారు. అనంతరం గుడిబండలో ఎన్ఆర్ఈజీఎస్, ఎస్డిఎఫ్ గ్రాంట్ ద్వారా మంజూరైన సీసీ రోడ్లకు భూమి పూజ నిర్వహించారు. అదేవిధంగా కందూరులో హైస్కూల్ కాంపౌండ్ వాల్, మినరల్ వాటర్ ప్లాంట్, సీసీ రోడ్లకు భూమి పూజ చేశారు. అనంతరం పొన్నకల్ రాచాల లో వివిధ అభివృద్ధి పనులను శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి

(మొదటి పేజీ తరువాయి)

జంగయ్య యాదవ్, వెంకటయ్య గౌడ్, అలీ, వెంకటయ్య యాదవ్, ఎర్ర శీను, రషీద్, హమీద్, శ్రీనివాస్ యాదవ్, హరి కిషన్ , గన్నెల శ్రీనివాస్, డైరెక్టర్ కృష్ణ, మాజీ సర్పంచ్ రామకృష్ణ, నారాయణ, పుల్లయ్య, రమేష్, పురుషోత్తం, వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వేంకటేశ్వర బ్రహ్మోత్సవాలు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల పరిధిలోని బాపన్‌పల్లి గ్రామ శివారులో వెలసిన వెంకటేశ్వర బ్రహ్మోతవల్లో భాగంగా ముదిరాజ్ మండల అధ్యక్షుడు మొగులప్ప ముదిరాజ్ నాయకులు బి నర్సింలు హనుమంతు శేఖర్ నర్సింలు గ్రామానికి చెందిన ముదిరాజ్ సోదరులు వెంకటేశ్వర స్వామి కళ్యాణ ఉత్స వములో పాల్గొనడం ఆనంతరం వెంకటేశ్వర దేవాలయం కమిటీ కి ముదిరాజ్ సంఘం తరపున తరపున 5000 రూపాయలు నగదు ఆర్థిక సాయం అంద జేశారు.

## వనపర్తి కీర్తి కిరీటంలో మరో కలికితురాయి





**- ఐటి టవర్ నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్**
**- 22 కోట్లు మంజూరు చేస్తూ %+ూ మీా చీూ%.. 01జారీ చేసిన ప్రభుత్వం**
**- ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి.**
**- సీఎం రేవంత్ రెడ్డి మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే**

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తికి ఐటీ టవర్ మంజూరైనట్లు ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి తెలిపారు ఈ సందర్భంగా మేఘారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు కు ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా మంత్రి%ఎ%జూపల్లి కృష్ణారావు , ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డి నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవికి కృతజ్ఞతలు తెలియజేశారు.. వనపర్తి దినదినాభివృద్ధి చెందుతున్న వనపర్తి జిల్లా కేంద్రంలో ఐటీ టవర్ నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు జారీ చేసింది వనపర్తి నియోజకవర్గం ఐటీ టవర్ నిర్మించాలంటూ స్థానిక శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రతిపాదనలకు సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం ఐటి టవర్ నిర్మాణానికి %+ూ మీా చీూ%... 01 ప్రకారం 22 కోట్ల రూపాయలను మంజూరు చేస్తూ అనుమతులు జారీ చేసింది ఈ ఐటి టవర్ నిర్మాణంతో ఉన్నత చదువులు అభ్యసించిన విద్యార్థులకు స్థానికంగానే ఉపాధి కల్పన జరుగుతోందని దేశ విదేశాలకు వనపర్తి కీర్తి తెలియజేసేందుకు ఈ ఐటి టవర్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ సందర్భంగా ఐటీ టవర్ నిర్మాణానికి అనుమతుల జారీ విషయంలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యార్థి తరగతి గదిలో ఉండగానే తాళం: తాళం పగలగొట్టిన విద్యార్థి తండ్రి





**లింగాల,మేజర్ న్యూస్:** పాఠశాలకు వచ్చే విద్యార్థులను కంటికి రెప్పలాగా చూసుకుంటూ తగు జాగ్రత్త చర్యలు తీసుకోవలసిన ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహించడంతో పాఠశాల తరగతి గదిలో పిల్లవాడు ఉండగానే బయటి నుంచి తాళం వేయగా విద్యార్థి తండ్రి అప్రమత్తం కావడంతో విద్యార్థి ఆచూకీ తెలుసుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. పాఠశాల ముగిసిన తరువాత విద్యార్థి తరగతి గదిలో ఉండగానే తాళం వేసిన ఘటన లింగాల మండల పరిదిలోని శాయిన్ పేట ప్రభుత్వ పాఠశాలలో బుధవారం చోటు చేసుకుంది. వివరాలు ఈ విదంగా ఉన్నాయి. శాయిన్ పేటకు చెందిన మల్లేష్ కుమారుడైన శరత్ పాఠశాలలో ఒకటో తరగతి చదువుతున్నడు. బుధవారం పాఠశాల ముగిసిన తరువాత ఉపాధ్యాయులు పాఠశాలకు తాళాలు వేసి ఇంటికి వెళ్లిపోయారు. శరత్ ఇంటికి రాకపోవడంతో పిల్లవాడి తండ్రి మల్లేష్ పాఠశాల పరిసరాలను పరిశీలిస్తూ తరగతి గదివద్దకు వెళ్లి కిటికీలోంచి చూడగా లోపల నిద్రస్తున్నట్లు తన కుమారుడ్ని గమనించాడు. వెంటనే తాళం పగులగొట్టి విద్యార్థి శరత్ ను బయటికి తీసుకొచ్చారు. ఈ విషయం పై ప్రధానోపాధ్యాయులు గణేష్ ను వివరణ కోరగా 3 గంటల తరువాత విద్యార్థులను బయట స్టడీ అవర్ లో కూర్చోబెట్టినట్లు సాయంత్రం పాఠశాల ముగిసిన తరువాత ఉపాధ్యాయుడు అన్ని గదులకు తాళాలు వేసినట్లు అందులో విద్యార్థిని గమనించలేదని తెలిపారు.

## కార్మికుల హక్కులు సాధన కోసం పోరాడే యూనియన్ 1104 యూనియన్

**- యూనియన్ 1104 సర్కిల్ సెక్రటరీ మొగులప్ప**



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో అహర్నిశలు విద్యుత్ కార్మికుల పక్షాన ప్రభుత్వం తో కార్మికుల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 నేటి కి ఏర్పడి 75 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ తరుణంలో నారాయణపేట డివిజన్ విద్యుత్ శాఖ కార్యాలయం ముందు 1104 కార్మికుల సంఘం జెండా ఆవిష్కరించారు. స్థానిక 1104 యూనియన్ ప్రాంతీయ కార్యాలయం దగ్గర నారాయణపేట సర్కిల్ సెక్రటరీ మొగులప్ప జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుక ఉన్నప్పుడు కార్మికుల సమస్యలు తీరుతాయని డివిజన్ అధ్యక్షుడు మొగులప్ప తన ప్రసంగంలో పేర్కొన్నారు. విధినిర్వహణలో కార్మికులు ఎదుర్కొనే సమస్యలు అధికారులు దృష్టి సారించనప్పుడు కార్మికుడికి వెన్నుదన్నుగా యూనియన్ తరపున నాయకులు ఉండి కార్మికుల పక్షాన పోరాడి సమస్యను నివృత్తి చేసుకుంటామని చెప్పారు. 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యుత్ కార్మికులు జెండా ఎగురవేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో 1104 యూనియన్ సర్కిల్ ప్రెసిడెంట్ గోవింద్ రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ నూనె రఘు, వైస్ ప్రెసిడెంట్ నజీర్, జంగీటి మల్లేష్,ఫోర్ మోన్ మల్లికార్జున్, కోశాధికారి బండి ఆనంద్, సర్కిల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జె.వెంకటేష్ మరియు లైన్ మెన్ లు ,, ఏ.ఎల్.ఎం.లు జె.ఎల్.ఎం, ఆర్టీజన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లోకపల్లి తిమ్మప్ప జాతర ప్రారంభం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మెజర్ న్యూస్ :** నారాయణపేట మండలం కర్ణాటక సరిహద్దులో వెలసిన లోక పల్లి తిమ్మప్ప(బాలాజీ వేంకటేశ్వర) జాతర ఉత్సవాలు బుధవారం పౌర్ణమి రోజు ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఉదయం స్వామి వారికి సుప్రభాత సేవ నిర్వహించి అభిషేకం చేసి పుష్పాలతో విశేషంగా అలంకరించారు.అనంతరం భక్తులు దాసొంగాలతో నైవేద్యం వండి స్వామి వారికి సమర్పించారు.ఆతరువాత శ్రీనివాస కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.జాతర ఉత్సవాలకు ఉమ్మడి పాలమూరు జిల్లా నుంచి కర్ణాటక రాష్ట్రం నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.భక్తులు స్వామి వారికి నైవేద్యం,తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.జాతర ఉత్సవాలకు పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.ఆర్టీసి ప్రత్యేక బస్సులు నడిపారు.

## మతపరమైన రిజర్వేషన్లతో బీసీలకు అన్యాయం - కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మతపరమైన రిజర్వేషన్లతో బీసీలకు నష్టం మతపరమైన రిజర్వేషన్లు కల్పించడంతో బీసీలకు అన్యాయం జరుగుతుందని , ముస్లింలను బీసీలో చేర్చకూడదని కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ డిమాండ్ చేశారు . బుధవారం నారాయణపేటలో బుదవారం విలేకరులతో మాట్లాడారు కుల గణన సమగ్రంగా జరపలేదని , క్రైస్తవులను ఏ కులంలో కలిపారు అనేది ప్రభుత్వం చెప్పాలని కోరారు . రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేసిందని విమర్శించారు .

## మిడ్జిల్ మండల కార్యాలయంలో జోరుగా సాగుతున్న రేషన్ కార్డ్ల ధరఖాస్తుల డాటా ఎంట్రీ

**- తహశీల్దార్ పులి రాజు**





**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రం లో గత రెండు రోజుల నుండి ప్రజా పాలన లో వచ్చిన రేషన్ కార్డ్ దరఖాస్తులను డాటా ఎంట్రీ చేయడంలో తహశీల్దార్ కార్యాలయం బిజీ బిజీగా నడుస్తుంది. మిడ్జిల్ మండల ప్రజాపాలన కార్యక్రమలలో కొత్త రేషన్ కార్డులు కొరకై ,రేషన్ కార్డులో చేర్చుటకు కొరకై సుమారుగా 3,300 ధరఖాస్తులు వచ్చాయి అని వాటిని కంప్యూటర్లు లో నిక్షిప్తం కొరకై డాటా ఎంట్రీ కంప్యూటర్ అపరేటర్ లతో ఎంట్రీ చేయడం జరగుతుంది. దరఖాస్తులు చేసుకున్న వారిని ఇందులో రాజకీయాలకు అతీతంగా ఎవరి వత్తిడిలు లేకుండా ప్రతి నిరూపేదలను గుర్తించి సర్వే చేయించి ప్రతి నిరుపేద కుటుంబలకు రేషన్ కార్డులు జారీ చేసే విధంగా ప్రభుత్వం నిర్వహిస్తుంది. అని ఒక ప్రకటనలో మిడ్జిల్ తహశీల్దార్ పులి రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ రవికాంత్, అదనపు గిర్దవారు అంబిక ,సీనియర్ సహాయకులు రాఘవేందర్ ,ఆపరేటర్ వెంకటేష్ ,గౌస్ ,శ్రీశైలం ,మల్లేష్ , సాయన్నలు, కార్యాలయం సిబ్బంది ఉన్నారు.

## ఈనెల 13న పోలింగ్ స్టేషన్ల అభ్యంతరాలపై సమావేశం : ఎంపీడీవో వెంకట్రాములు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలలో ఈనెల 11న ప్రచురణ చేసిన ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ స్టేషన్ల జాబితాపై అభ్యంతరాలను ఈనెల 13న ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో వెంకట్రాములు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు, మధ్యాహ్నం రెండు గంటలకు ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఆయా పార్టీల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.

## ఘనంగా అడ్డాకుల మాజీ జడ్పీటీసీ జన్మదిన వేడుకలు



**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** అడ్డాకుల మండల పరిధిలోని పెద్ద మునగాలచెడ్ లో బుధవారం అడ్డాకుల మాజీ జడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు రాజశేఖర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. తన చిరకాల మిత్రుడు దేవరకద్ర మాజీ శాసనసభ్యుడు ఆల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలకు హాజరై రాజశేఖర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో అడ్డాకుల మండల సింగిల్ విండో చైర్మన్ మద్దూరి జితేందర్ రెడ్డి, మండల బారాస అధ్యక్షుడు టి.శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యుడు పొన్నకల్ మహిముద్, శ్రీరాములు, బారాస సీనియర్ నాయకులు మద్దూరి చంద్రమోహన్ రెడ్డి, శాఖాపూర్ మాజీ సర్పంచ్ గోద జయన్న గౌడ్, మాజీ ఎంపీటీసీ లు రంగన్న గౌడ్, చంద్రయ్య, గణేష్, అడ్డాకుల మండల బారాస మహిళా అధ్యక్షురాలు ఆవుల సుజాత, జాజాల రాజేశ్వర్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, చక్రపాణి రెడ్డి, రమేష్ గౌడ్ అడ్డాకుల మండలంలోని మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బారాస గ్రామ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత



**వెల్దండ. మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గానుగట్టు తండాలకు చెందిన భీమయ్య పేరిట మంజూరైన రూ. 44 వేల , రవీందర్ పేరిట మంజూరైన రూ. 48 వేల సీఎం సహాయ నిధి చెక్కు లను కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చేరక రాజశేఖర్ బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అనారోగ్యంతో హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఆసుపత్రి బిల్లుల సహాయంతో ముఖ్యమంత్రి సహాయనిధికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో దరఖాస్తు చేసుకోగా చెక్కులు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగయ్య, భీమరాజు, వెంకటయ్య, దాసు రాములు, మల్లేష్, రామ స్వామి, బిక్షపతి, చంటి తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** మల్లేపల్లి గ్రామపం చాయ తీలోని తిమ్మరెడ్డి కుంటా తాండలో సభవాట్ దేవులా (75) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రమేష్, మంజ్య, లక్ష్మన్, రాజేష్, రవి గ్రామస్తులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు,యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో దృఢంగా ఉండాలి

### - కేజీబీవీల పర్యవేక్షణ అధికారిణి శోభారాణి





**అచ్చంపేట మేజర్న్యూస్:** కేజీబీవీ విద్యార్థినిలు ఆత్మవిశ్వాసంతో దృఢంగా ఉండాలని కేజీబీవీల పర్యవేక్షణ అధికారిని శోభారాణి అన్నారు. బాలిక విద్యను బలోపేతం చేయడమే కేజీబీవీ లక్ష్యం, అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు, సిబ్బంది పని చేయాలని జిల్లా కేజీబీవీల పర్యవేక్షణ అధికారి శోభారాణి అన్నారు. బుధవారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆమె పరిశీలించారు. విద్యార్థినిలకుఅందుతున్నబోధనా విధానాన్ని,మెనూ పరిశీలించారు. ముందుగా విద్యార్థినుల ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు అందుతున్న ఆహార పదార్థాలను మెనూ స్వయంగా పరిశీలించారు. స్టోర్ రూమ్ను పరిశీలించి స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. కూరగాయలు, పప్పు దినుసులు, నాణ్యత ప్రమాణాలు పాటించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. కేజీబీవీ విద్యార్థినీలతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ ఉన్నత ప్రాథమిక స్థాయిలలో కళాశాల స్థాయిలో బోర్డింగ్ సౌకర్యాలతో కూడిన రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం ద్వారా సమాజంలోని వెనుకబడిన సమూహాల బాలికలకు నాణ్యమైన విద్య సాధ్యమయ్యేలా మరియు అందుబాటులో ఉండేలా చేయడం కేజీబీవీల యొక్క లక్ష్యం అని చెప్పారు. విద్యార్థినిల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని నాణ్యమైన మెనూ అందించాలని కేజీబీవీ ఉపాధ్యాయులుసమయపాలన పాటించాలని తగు సూచనలు చేశారు. కేజీబీవీ విద్యార్థులతో ముచ్చటిస్తూ, రానున్న ఇంటర్ పదో తరగతి పరీక్షలకు ఆత్మవిశ్వాసంతో హాజరయ్యేలా సిద్ధం కావాలని తెలియజేశారు. వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలకు ఉత్సాహంతో ముందుకెళ్లాలని సూచించారు. విద్యార్థినులకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

### - బీసీ జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణ యాదవ్ - తహసిల్దార్కు వినతిపత్రం అందజేత



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికలలో చట్టబద్ధతతో కూడిన 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బిసి జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం జడ్చర్ల మండల తహసిల్దార్ బ్రహంగౌడ్ కు బీసీ జాగృతి సేన ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బూరుగుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేసి ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే చేపట్టిందని అన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు బిసి రిజర్వేషన్ల ఏర్పాటు లక్ష్యంగా ప్రత్యేక కమిషన్ను ఏర్పాటుచేసి రాష్ట్రంలోని అన్ని సామజవర్గాలకు చెందిన ప్రజలతో వినతులు స్వీకరించారని గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్ల అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపట్టినప్పటికీ మెజార్టీ హిందూ బీసీల మన్ననలు పొందలేక పోయిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 42.25 శాతం బిసి జనాభా లెక్కలను బిసి సామాజిక వర్గం ప్రజలు విశ్వసించడం లేదని, గత ప్రభుత్వం నిర్వహించిన సకలజనుల సర్వే ఆధారంగా రాష్ట్రంలో హిందు బిసిల జనాభా ప్రస్తుతం 56శాతం ఉందని, ఈబిసి జనాభా తో కలిపితే 66శాతం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బిసి జనాభా లెక్కల పై పునః సమీక్ష చేపట్టాలని, అవసరమైతే మళ్లీ సబ్బండ కులాల గణన చేపట్టి బీసీ డిక్లరేషన్ సభలో ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థలు ఎన్నికలలో బిసిలకు ప్రభుత్వ పరంగా చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్లను ప్రకటించాకే ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా బిసి జాగృతి సేన ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి జాగృతి సేన మండలప్రధాన కార్యదర్శి గౌడుగు నర్సిములు, కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి లింగంపేట్ శేఖర్, జిల్లా నాయకులు గోపాల్, కట్ట మురళి పట్టణఅధ్యక్షులు శివ రాములు, శివశంకర్,మండల ప్రచార కార్యదర్శి రాములు పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, మండల సహాయ కార్యదర్శి వెంకటేష్ పాల్గొన్నారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### - సీనియర్ సివిల్ జడ్జి వి రజిని




**గోపాలపేట మేజర్ న్యూస్ :** విద్యార్థులు మత్తు పదార్థాలకు మాదక ద్రవ్యలకు దూరంగా ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి వి రజిని అన్నారు బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వలనకలిగే నష్టాల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై జడ్జి మాట్లాడుతూ మత్తు మాదకద్రవ్యాలకు అలవాటు పడి యువత వారి బంగారు జీవితాలను మొదటి దశలో నాశనం చేసుకుంటున్నారని విద్యార్థులు ఎవరు కూడా అలాంటి వాటికి దూరంగా ఉండాలని తెలిపారు మాదక ద్రవ్యాలను తీసుకోవడం వలన సంతోషం కలుగుతుంది బాధలు దూరం అవుతాయని అపోహ నుండి బయటికి రావాలని సూచించారు మాదకద్రవ్యాలు వాడటం వలన మెదడు నాడీ వ్యవస్థ అన్ని రకాల శరీర అవయవాలపై ప్రభావం చూపి చిన్న వయసులో మరణిస్తున్న వారి సంఖ్య పెరిగిపోతుందని గుర్తుచేసి మత్తు మాదక పదార్థాలను మన పరిసరాల్లో నియంత్రించాలన్నారు డాక్టర్ మంజుల మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వాటి నుండి ఎలా బయటపడాలి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో అడ్వకేట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణయ్య సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటివ్ ఎం కవిత పాఠశాల హెచ్ఎం రాందేవ్ రెడ్డి ఉపాధ్యాయులు యాదగిరి ధర్మరాజ్ తాజుద్దీన్ నటరాజ్ గుణవతి తదితరులున్నారు.

# ఆర్.బి.ఎస్.కే ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి అద్దాలు అందజేత



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశాల మేరకు రాష్ట్రీయ బాల స్వస్తియ కార్యక్రమం (ఆర్.బి.ఎస్.కే)ఏం హెచ్ టీ -4 టీం ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు కంటి అద్దాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏం హెచ్ టీ -4 టీం సిబ్బంది డాక్టర్ రఘు మాట్లాడుతూ కడుకుంట్ల పి. హెచ్.సి, ఘన్పూర్ సి. హెచ్.సి, కమలదిన్పూర్ పి. హెచ్.సి ఏరియాలలో ఉండే ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలలో చదువుతున్న 9,10 తరగతులు, ఇంటర్మీడియట్ చదువుతున్న 3000 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించామని కంటి సమస్యలు ఉన్న 210 మంది విద్యార్థులను గుర్తించామని వారికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రత్యేక చొరవతో తన నిధుల నుండి కళ్లద్దాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. మొదటిరోజు ఘనపురం, కమాలుద్దీన్ పూర్ పీ. హెచ్.సి ల పరిధిలోకి వచ్చే స్కూల్,కళాశాలల విద్యార్థులు 56 మందికి కళ్లద్దాలు అందజేశామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పరీక్షల సమయంలో కంటి సమస్యలతో బాధపడుతున్న విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు జిల్లా కలెక్టర్ కు, ఆర్.బి.ఎస్.కే ఏం హెచ్ టీ -4 టీం సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏం హెచ్ టీ -4 సిబ్బంది డాక్టర్ రఘు,ఫార్మసిస్టు శ్రీవిద్య, ఏఎన్ఎం లక్ష్మి, అధ్యాపకులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్లో మెరిసిన తెలకపల్లి కార్తికేయ

### - అభినందించిన కళాశాల ప్రిన్సిపాల్, శ్రీ చైతన్య యజమాన్యం



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** మండల కేంద్రానికిచెందిన విద్యార్థి వారణాసి కార్తికేయ తండ్రి వారణాసి రాజేష్ శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు జాతీయ స్థాయిలో నిర్వహించిన జేఈఈ మెయిన్స్ పరీక్షలో ర్యాంకులు సాధించారు వారణాసి కార్తికేయ 97. 54 ఉత్తమ ర్యాంకులు సాధించి తమ సత్తా చాటారు. పేదింటి విద్యా కుసుమాలు ర్యాంకులు సాధించడం పట్ల విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ చైతన్యజమాన్యం అభినందించారు. జేఈఈ మెయిన్స్ పరీక్షలలో హైటెక్ సిటీ శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు ఐఐటి అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించారు. తెలకపల్లి వాసులు మాట్లాడుతూ తెలకపల్లికి రాబోయే కాలానికి మంచి పేరు ప్రతిష్ట తీసుకురావాలని కోరుకుంటున్నారు.

## డిఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య అధికారి (డి ఎం హెచ్ ఓ) డాక్టర్ కృష్ణ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక వైద్య అధికారి డాక్టర్ మనుప్రియ తో మాట్లాడి ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న సేవలను సమీక్షించారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు సక్రమంగా అమలు చేయాలని ఆదేశించారు. స్టాఫ్ హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు.

## వైభవంగా శివ స్వాముల మహా పడిపూజ



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఆచార్యపూర్ గ్రామంలో బుధవారం జ్యోతిర్లింగాల ద్వాదశి మహా పడిపూజ కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహా పడిపూజ కార్యక్రమానికి శివ స్వాముల గురు స్వామి వీరభద్ర స్వామి దేవాలయ అర్చకులు తమ్మలి రాము ముఖ్యఅతిథిగా హాజరై పూజా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా స్వామి వారిని అలంకారప్రాయంగా తీర్చిదిద్ది నైవేద్యం, అభిషేకం సమర్పించి శ్రీ మల్లికార్జున స్వామి, భ్రమరాంబ దేవి లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో నిర్వహించిన శివ స్వాముల మహా పడిపూజ కార్యక్రమానికి మండలం నుంచి శివ స్వాములు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామి వారి దివ్య సన్నిధిలో నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. శివ స్వాములంతా ఆడి పాడుతూ భజన సంకీర్తన లు గావించడంతో ఆచార్య పూర్ గ్రామమంతా శివనామస్మరణతో మారుమోగిపోయింది. మహా పడిపూజ కార్యక్రమాన్ని తిలకించేందుకు గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వచ్చి వెళ్లే భక్తులకు గ్రామ శివ స్వాములు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు నర్సిరెడ్డి, జి వీరేష్, పిట్ల రాజు, ఆనంద్, బండి నరేష్ కుమార్, రాజు, ఆచార్య పూర్ గురుస్వాములు చిన్న, గాంధీనగర్ గంగపురి, రాజు, ఆంజనేయులు, గొర్ల శ్రీను, బైక్ ని శివ, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండలంలోని ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మెగా రెడ్డి లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ లను పంపిణీ చేశారు గోపాల్పేట మండల పరిధిలో 34 మంది కి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ 30 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు ఏదుల మండల పరిధిలోని ఒక్కరికి కళ్యాణ లక్ష్మి చెక్కును పదిమందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల ఇన్చార్జి సతీష్రెడ్డి రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వాడాల పర్వతాలు జయపాల్ రెడ్డి సుఖేందర్ రెడ్డి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొంకి వెంకటేష్ తదితరులున్నారు

# వేసవిలో నాణ్యమైన విద్యుత్ అందించాలి : సి.జీ.ఎం. వి. ప్రభాకర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** వేసవి లో వినియోగ దారులకు నాణ్యమైన విద్యుత్ అందించాలని సిజి ఎం.వి.ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. రానున్నది వేసవికాలం కావటంతో స్థానిక టి.జీఎస్. పి.డి.సి. ఎల్. నారాయణపేట జిల్లా పర్యవేక్షణ అధికారి వి. ప్రభాకర్ నేతృత్వంలో స్థానిక ఎస్.ఈ. కార్యాల యంలో బుధవారం జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావే శంలో వేసవిలో పెరిగే విద్యు త్ డిమాండ్ కు సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సి.జీ.ఎం. ప్రభాకర్ సూచించా రు. ముందస్తు ప్రణాళికలో భాగంగా వేసవిలో పెరిగే విద్యుత్ వాడకం తట్టుకునే విధంగా అదనంగా స్థానిక ఎస్.ఈ. సంజీవరెడ్డి పవర్ ట్రాన్స్ ఫర్మర్స్ కోసం రూ. 4 కోట్లు , 11 కే.వి. లైన్ నిర్మాణం కోసం రూ. 80 లక్షలు , 33 కే.వి. లైన్ ఏర్పాటు కోసం 30 లక్షలు , నూతన డి.టి.ఆర్. ఏర్పాటు కు రూ. 4.5 లక్షలు ప్రణాళికలు రూపొందించారు. ఈ సమావేశంలో ప్రత్యేక చొరవ తీసుకుని విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా సరఫరా చేసేలా వనరులుసమకూర్చుకోవాలని సి.జీ.ఎం. ప్రభాకర్ సూచించారు. 33/11 కె.వి. ఉప విద్యుత్ కేంద్రాల పనితీరును పర్యవేక్షించటం, నియంత్రికల ఓవర్ లోడ్ లేకుండా నూతన నియంత్రికలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అలాగే 11 కే.వి. విద్యుత్ తీగల అధిక లోడ్ లేకుండా మరియు విద్యుత్ నియంత్రికలు అవసరమైన చోట మార్చుటకు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. వేసవిలో వినియోగ దారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలని అధికారులకు వి.ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్.ఈ. సంజీవరెడ్డి , ఎమ్.ఎన్.పి. డి.ఈ. శ్రీనివాస్, డిఈటి. జీతేందర్, ఆపరేషన్ డి.ఈ. నర్సింహ రావు, ఏడిఇ, ఏఈ , విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

# మధ్యయుగపు సామాజిక పితామహుడు సంత్ రవిదాస్

### - బిఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో ఘనంగా సంత్ రవిదాస్ జయంతి వేడుకలు




**జడ్చర్ల మేజర్‌న్యూస్:** మధ్యయుగపు నాటి సామాజిక పితామహుడు సంత్ రవిదాస్ అని స్థానిక డాక్టర్ బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపల్ డాక్టర్ నర్మద, హిందీ విభాగ అధ్యక్షులు డాక్టర్ నరసింహారావు, కళ్యాణి అభిప్రాయపడ్డారు. కళాశాల హిందీ విభాగం ఆధ్వర్యంలో ప్రసిద్ధ హిందీ కవి, సంఘసంస్కర్త సంత్ రవిదాస్ జయంతిని కళాశాల విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ముందుగా సంత్ రవిదాస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ సంత్ రవి దాస్ బోధనలు నేటి సమాజానికి మార్గదర్శకం చేస్తాయని, విద్యార్థులు సైతం వాటిని అనుసరించాలని అన్నారు. మధ్యయుగంలోనే సామాజిక అసమానతలను తొలగించి సమాజంలో సమానత్వం తేవడానికి ఎంతో కృషి చేశాడని, ఆయన రచనలు భక్తి ఉద్యమంలో ముఖ్యమైన భూమిక పోషించాయని అన్నారు. అదేవిధంగా తెలుగు విభాగ అధ్యక్షులు నర్సింహులు, అధ్యాపకులు డాక్టర్ వెంకటయ్య, డాక్టర్ నాగలక్ష్మి, ఆంగ్ల అధ్యాపకులు సతీష్ రెడ్డి, తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ పుష్పలత తదితరులు మాట్లాడుతూ కులమత వర్గబేదాలను ఆయన విభేదించిన విధానాన్ని, ప్రజల్లో చైతన్య నింపేలా ఉన్న ఆయన రచనలను గురించి గొప్పగా వివరించారు. భక్తి ఉద్యమ ఔనత్యాన్ని ఆయన చాటి చెప్పారన్నారు. నిరాకార, నిర్గుణభక్తిలో రవిదాస్ పాత్రను, ఆయన బోధనలను విద్యార్థులకు వివరించారు. భక్తి ఉద్యమంలో రవిదాస్ పాత్ర ఎనలేనిదని ఆయన శిష్యురాలే మీరాబాయి అని తెలియజేశారు. 14, 15వ శతాబ్దపు కాలంలో చిద్రంమవుతున్న సామాజిక, రాజనీతిక పరిస్థితుల మధ్యలో భక్తి ఉద్యమం ఏ విధంగా సామాన్యులకు తోడ్పాటు అందించిందో,అభద్రతా భావంతో వున్న సామాన్యుల పట్ల ఆశావాద దృక్పథాన్ని ఎలా సమకూర్చిందో వివరించారు. ఆయన బోధనలో కుల మత వర్గ విభేదాలను ఎలా వ్యతిరేకించారొ ఉంటంకించారు. సంత్ రవిదాస్ బోధనలు సామాన్య ప్రజలకు అర్థమయ్యేటట్టు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉప ప్రధానాచార్యులు డాక్టర్ శ్రీనివాసులు, అధ్యాపకులు వెంకట్ రెడ్డి, షాహిన్ సుల్తానా, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పతకాలు సాధించిన కింగ్ షోటోకాన్ విద్యార్థులకు ఘన స్వాగతం



**పాలమూరు మేజర్ న్యూస్ :** విశాఖపట్నంలోని రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన 2వ ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ లో పాల్గొని పతకాలు సాధించి బుధవారం జిల్లా కేంద్రానికి చేరుకున్న కింగ్ షోటోకాన్ కరాటేదూ ఇండియా విద్యార్థులను జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ లో మైనార్టీ నాయకుడు మహమూద్ అలీ సనా తదితరులు స్వాగతం పలికి పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు.అంతర్జాతీయ స్థాయి కరాటి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆంజనేయులు, వెంకటేష్, మహమూద్, కింగ్ షోటోకాన్ కరాటే అకాడమీ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ, విద్యార్థులు మహమ్మద్ హుజేఫ్ షరీఫ్, మారియ బేగం, ఆయేషా బేగం, సాబేర్ పాషా, సూఫియన్ అలీ, అమాన్ అలీ, హఫీసా బేగం, బి నిఖిల్, సాయి ప్రణీత్ పాల్గొన్నారు.

# ఘనంగా 1104 యూనియన్ 75 వసంతి వేడుకలు



**పాలమూరు మేజర్‌న్యూస్:** తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ 75 వ వసంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాటినం జూబ్లీ వారోత్సవాల్లో భాగంగా ఆ సంఘం ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని విద్యుత్ శాఖలోని అన్ని విభాగాల కార్యాలయ ఆవరణం, డివిజన్, యూనియన్ ఆఫీసు ప్రాంగణాల్లో, సర్కిల్ ఆఫీస్ ఎదురుగా 1104 యూనియన్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు జి.స్వామి ఆధ్వర్యంలో కేకు కట్ చేశారు.వివిధ శాఖల ఉద్యోగులు కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ యూనియన్ ఆవిర్భావం నుంచి కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటాలు చేసిందని, కుల మత, పార్టీలకు అతీతంగా కార్మికులు, ఉద్యోగుల పక్షాన నిలిచిందన్నారు. కార్మికుల క్షేమమే ధ్యేయంగా, అనినిత్యం వెంట ఉంటుందని, కార్మికులంతా ఒకే తాటిపై కలిసికట్టుగా ఉండాలని, యూనియన్ ఇచ్చే పిలుపులను పాల్గొని విజయవంతం చేయాలని కార్యదర్శి పాండు నాయక్ కోరారు.కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, పెంటయ్య, శేఖర్, రామరాజు, విజయ్ కుమార్, కుమార్, రమేష్ కుమార్, మురళి, రవిశంకర్, వెంకట్ నారాయణరెడ్డి పాల్గొన్నారు.

# గర్భిణీకి ప్లేట్లెట్స్ దానం చేసిన యువశక్తి ఫౌండేషన్




**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** నిండు గర్భిణీ స్త్రీ కి మానవత్వంతో స్పందించి 68 వ సారి ప్లేట్లెట్స్ దానం చేసానని యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు తెలిపారు.వివరలోకి వెళితే దేవరకద్ర నియోజక వర్గానికి చెందిన లక్ష్మి పాలమూరు జిల్లా శ్రీ కృష్ణ హాస్పటల్ లో డెలివరీ కోసం అడ్మిట్ అవ్వగా ఆమెకు ప్లేట్లెట్స్ తక్కువ ఉన్నాయి. వెంటనే బి పాజిటివ్ ప్లేట్లెట్స్ ఎక్కించాలని డాక్టర్స్ చెప్పడంతో స్థానికుల సమాచారం మేరకు కుటుంబ సభ్యులు యువ శక్తి ఫౌండేషన్ కి సమాచారం ఇవ్వగా మానవత్వం తో స్పందించి నిండు గర్భిణీకి ఫౌండేషన్ అధ్యక్షులు కాగితాల మధు ప్లేట్లెట్స్ దానం చేశారు.ప్రతిరోజు చాలామంది గర్భిణీ, క్యాన్సర్, డయాలసిస్, తలసేమియా, డెంగ్యూ మరియు రకరకాల ఆపరేషన్ వల్ల బ్లడ్ దొరకక చాలా ఇబంది పడుతున్నారు. ఆరోగ్యావంతమైన యువతీ, యువకులు మీ యొక్క బ్లడ్ గ్రూప్ తెలుసుకొని స్వచ్ఛందనగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ ప్రెసిడెంట్ కాగితాల మధు, చందు , నరేష్ గౌడ్, శివ, రాణి, సురేష్, ఆనంద్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## 16న పేటలో జాతీయ స్థాయి కరాటే పోటీలు

### - హాజరు కానున్న ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో ఈనెల 16 న జాతీయ స్థాయి 24వ కరాటే ,కుంఫు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు షాహిన్ సలాం బిన్ ఉమర్ తెలిపారు. ఈ పోటీల ప్రారంభోత్సవాలకు నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ఎమ్మె ల్యే గారు ముఖ్య అతిథు లుగా హాజరుకా నున్నారనీ తెలిపారు.డ్రాగన్ షోటో ఖాన్ కరాటే డు స్పోర్ట్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి జాతీయ స్థాయి పోటీలలో దాదాపుగా 11 రాష్ట్రాల నుంచి కరాటే, కుంఫు విద్యార్థులు రానున్నారని తెలిపారు.ఈ కరాటే పోటీలు నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎస్. ఆర్.గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహి స్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ లు పాల్గొన్నారు.

## జిల్లా కబడ్డీ సబ్ జూనియర్ బాల బాలికల జట్లకు ఎంపికలు



**మహబూబ్‌నగర్ స్పోర్ట్స్ మేజర్‌న్యూస్:** ఈనెల20నుంచి 23 వరకు వికారాబాద్ జిల్లాలో జరిగే 34వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అంతర్ జిల్లా స్థాయి కబడ్డీ బాల బాలికల పోటీల లో పాల్గొనుటకు బుధవారం జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో మహబూబ్ నగర్ జిల్లా కబడ్డీ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కబడ్డీ సబ్ జూనియర్ బాల బాలికల జట్లకు ఎంపికలు నిర్వహించారు. మహబూబ్‌నగర్ జిల్లాకబడ్డీ సంఘం ప్రధాన కార్యదర్శి ఈ కురుమూర్తి గౌడ్ మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లా నలుమూలల నుండి 100 మంది బాలబాలికలు హాజరైనట్లు తెలిపారు. ఈ ఎంపికల లో క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించిన క్రీడాకారులను జిల్లా బాల బాలికల జట్లకు ఎంపిక చేసి రాష్ట్రస్థాయి పోటీలలో నివేదిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా కబడ్డీ సంఘం ఉపాధ్యక్షుడు దామోదర్ రెడ్డి, యు. శ్రీనివాసులు, కే.నరసింహులు, నిర్వాహక కార్యదర్శి బాల రాజయ్య, సభ్యులు పాపారాయుడు, గణేష్, ఆర్. శ్రీనివాసులు, అనురాధ, జిల్లా సీనియర్ కబడ్డీ క్రీడాకారులు, గ్రామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ కమిషనర్‌ను సన్మానించిన బీజేపీ పార్టీ పట్టణ అధ్యక్షులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ నగర అధ్యక్షుడు పోషల్ వినోద్ బుదవారం రోజు బదిలీపై విచ్చేసిన మున్సిపాలిటీ కమిషనర్ భోగేశ్వర్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది, అలాగే పట్టణ పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పట్టణంలోని 5 వ వార్డు కు చెందిన ఆర్టీసీ కాలనీ దగ్గర పగిలిన పెద్ద పైప్ లైన్ లీకేజీ ను సరిచేయించి వృధాగా పోతున్న నీటిని ఆపాలని మరియు టీచర్స్ కాలనీ, శ్రీనివాస కాలనీ మరియు సాయి విజయ కాలనీలను సందర్శించి డ్రైనేజీ వ్యవస్థ మెరుగు తీరుకై తగు అభివృద్ధి చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.

## నూతన ప్రభుత్వ ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండలంలోని రంగారెడ్డి గూడ గ్రామపంచాయతీలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# గుడేబల్లూర్ యువకుడి ఆవిష్కరణ అద్భుతం

### - పెట్రోల్ టూ చార్జింగ్ బైక్ - చార్జింగ్‌తో 90 కిలోమీటర్లు ప్రయాణం





**కృష్ణ మేజర్ న్యూస్ :** టాలెంట్ ఎవరు సొత్తు కాదు సంకల్పం వుంటే చాలు అద్భుత ఆవిష్కరణలు చేయవచ్చని నిరూపించాడు. గుడేబల్లూర్ గ్రామానికి చెందిన సిద్దురామ్. ఎలక్ట్రిక్ బైక్ తయారు చేసి అందరిచేత ఔరా అనిపించుకుంటున్నాడు. ఈ సందర్భంగా బుధవారం సూర్య దినపత్రిక తో సిద్దు రామ్ మాట్లాడారు. నారాయణ పేట జిల్లా మక్తల్ నియోజకవర్గం గుడేబల్లూర్ గ్రామానికి చెందిన వాకిటి సిద్దురాం తండ్రి వాకిటి రామకృష్ణ చిన్నప్పటి నుంచి సిద్దరాంకు బైక్లు అంటే చాలా ఇష్టంతో 8 వ తరగతి నుంచి ఎలక్ట్రికల్ వస్తువుల మీద ఆసక్తి చూపేవాడు. ప్రస్తుత పరిస్థితుల్లో పెట్రోల్ రేట్లు పెరగడం సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా ఈ చార్జింగ్ బైక్‌ను రూపొందిచిన్నట్లు పేర్కొన్నారు. తన పాత స్పెండర్ ప్లస్ బైక్‌ను ఇలా ఎలక్ట్రికల్ బైకుగా ఆవిష్కరణ చేసినట్లు తెలిపారు. ఆనంతరం ప్రతి రోజు తన పొలానికి ఇంటికి తిరగడానికి పెట్రోల్, దానికి తోడు పెట్రోల్ ఖర్చులు అధికమవడం వల్లన ఈ ప్రయోగంతో పనులను త్వరగా కొనసాగుతున్నయన్నారు. హబ్ మోటర్ ,65 హెూల్ట్ బ్యాటర్, 75 ఏహెచ్‌లతో పాటు పలు వస్తువులను ఉపయోగించి 2 ఇన్ వన్ బైక్ లా ఎలక్ట్రికల్ బైకు తయారు చేసినట్లు తెలిపారు. ఈ బైకుకు 2 గంటల 45 నిమిషాలు చార్జింగ్ పెట్టి సుమారు 90 కిలోమీటర్ల వరకు ప్రయాణానికి అనుకూలమని, ముఖ్యంగా ఎలక్ట్రికల్ బైకుకు నార్మల్, మీడియం, హై మూడు గేర్లతోపాటు ఒక రివర్స్ గేర్ను కూడా అమర్చి, రివర్స్ వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. అంతేకాకుండా ముందు వైపు ఒక సీసీ కెమెరాను ఆమార్చినట్లు తెలిపారు. ప్రయాణ సందర్భంలో చార్జింగ్ అయిపోతే యధావిధిగా పెట్రోల్ పోసి బైక్ ను డ్రైవ్ చేయవచ్చు అని అన్నారు. గత మూడు నెలల పాటు ఈ ప్రయోగం చేయగా ప్రయోగం విజయవంతం కావడంతో ఫిబ్రవరి 7న తన పుట్టినరోజు సందర్భంగా ప్రయోగం విడుదల చేయడం పట్ల సంతోషంగా వ్యక్తం చేశారు. యువకుడి నూతన ఆవిష్కరణ ద్వారా అధిక మైలేజ్ ఇచ్చే వాహనాన్ని తయారు చేయడం చాలా సంతోషంగా ఉందని స్థానికులు చెబుతున్నారు. ప్రస్తుతం వాహనాల వినియోగం పెరిగిందని ప్రతీ వ్యక్తికి బైక్ అనేది అవసరం అవుతుందని చెప్పారు. పెరుగుతున్న పెట్రోల్ ధరల వల్ల సామాన్యులకు ఇబ్బంది కలుగుతుందని ఇలా కరెంట్ ద్వారా ఎక్కువ మైలేజ్ ఇచ్చే విధంగా యువకుడు తయారు చేసిన వాహనం సామాన్య ప్రజలకు అవసరమని పేర్కొన్నారు.

## ఎంపీటీసీ/జెడ్పిటిసి ఎన్నికల అర్.అర్.లు, ఏ.అర్.ఓ.లు, నోడల్ అధికారులకు శిక్షణా కార్యక్రమం

### - రిటర్నింగ్ అధికారుల శిక్షణ తరగతుల నిర్వహణ






**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** బుధవారం జడ్.పి. కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల విధులను నిర్వర్తించనున్న రిటర్నింగ్ అధికారులు,సహాయ రిటర్నింగ్ అధికారులు,నోడల్ అధికారులకు రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన ట్రైనర్ లతో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమం లో ట్రైనర్ లు ఎన్నికలు బ్యాలెట్ పత్రాల ద్వారా జరుగనున్న నేపథ్యంలో, నోటిఫికేషన్ జారీ నుండి నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు,పోలింగ్, కౌంటింగ్ వరకు ప్రతి దశలో రిటర్నింగ్ అధికారులు అత్యంత జాగ్రత్తగా, పూర్తిస్థాయిలో బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థికి పూర్తి అవకాశం కల్పించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేసిన తక్షణమే ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కావాలని, అభ్యర్థులు ఎన్ని నామినేషన్లు సమర్పించినా వాటిని పూర్తిగా పరిశీలించి, ఆమోదించినవి, తిరస్కరించినవి, తిరస్కరణకు గల కారణాలను స్పష్టంగా ప్రకటించాలని సూచించారు. శిక్షణ పొందిన ట్రైనర్ లు ఆకుల మహేష్,నాగ రాజు,దానం రవీందర్,శ్రీనివాస రెడ్డిలు ఎన్నికల నిర్వహణలో పలు అంశాల పై వివరించి సందేహాలు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్.పి. డిప్యూటీ సి.ఈ.ఓ ఎస్.ముషాహిధా బేగం, సి.ఎం.ఓ బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బైపాస్ బాధితులను ఆదుకునే వరకు పోరాడుతాం : సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బండపల్లి బాలస్వామి



**చారకొండ, మేజర్‌న్యూస్:** కోదాడ జడ్చర్ల జాతీయ రహదారి167 లో భాగంగా చారకొండ మండల కేంద్రం నుండి మర్రిపల్లి వరకు రెండు కిలోమీటర్ల మేరకు చేపట్టిన బైపాస్ నిర్మాణంలో ఇండ్లు కోల్పోతున్న బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకునేంతవరకు పోరాటం కొనసాగిస్తామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బండపల్లి బాలస్వామి అన్నారు బుధవారం మండల కేంద్రంలో బైపాస్ బాధితులు చేపట్టిన నిరాహార దీక్షలు రెండో రోజుకు చేరాయి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి బైపాస్ విస్తరణలో 29 నిరుపేదలకు కుటుంబాలకు చెందిన ఇండ్లను ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా నేలమట్టం చేశారని అన్నారు బాధితులకు ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్ డి ఓ లకు విన్నవించిన తమ సమస్యలను ఏమాత్రం పట్టించుకోకుండా గాలికి వదిలేశారని ధ్వజమెత్తారు ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపరిహారం పెంచడంతోపాటు ఇంటి స్థలం ఇచ్చి నూతన ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో బాధితులు సందూరి చిట్టెమ్మ, గుండె యాదమ్మ, అలివేలు, విజయ ,వెంకటమ్మ ,లాలమ్మ, గుండె బాలనారి, లింగమయ్య నల్ల కిరణ్, అంజమ్మ, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధికి నోచుకోని గ్రామాలు : ఎమ్మెల్యే మెగా రెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గత పదేళ్ల బి ఆర్ ఎస్ పాలనలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆరోపించారు బుధవారం మండలంలోని గ్రామాల్లో సిసి రోడ్లు మురికి కాలువలు శంకుస్థాపనలకు ప్రారంభం వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డులు ఇల్లు నిర్మాణాలకు వేలాదిగా దరఖాస్తులు వస్తున్నాయని గ్రామాలు కూదెలైనవి వని ఆయన అన్నారు నేటి ఇందిరమ్మ రాజ్యంలో గ్రామ గ్రామాన ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు పూర్తిస్థాయిలో అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు గతంలో ఎన్నడు లేని విధంగా ఎస్సీ కాలనీలా బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఇక క్రమంలోనే ప్రభుత్వ మందూరు చేసిన నిధులకు సంబంధించిన అభివృద్ధి పనులకు ప్రారంభలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు తాడిపర్తి చెన్నూరు బుద్ధారం పోలికపాడు కర్మయకుంట తండా ఏదుల అనంతపూర్ ఏదుట్ల గోపాలపేట జయన్న తిరుమలాపురం మున్నూరు గ్రామాల్లో సిసి రోడ్లకు మురికి కాలులకు శంకుస్థాపనకు పూజ చేశారు ఆయా గ్రామాల్లో మహిళలతో గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు ఇందిరమ్మ రాజ్యంలో ఎవరు ఇబ్బంది పడకుండా ఉంటారని ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందుతాయని వారికి భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పర్వతాలు జైపాల్ రెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిట ఆదిత్య ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొంకి వెంకటేష్ ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరి సత్తా ఏంటో తెలుస్తుంది

**కోస్గి మేజర్‌న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికలలో ఎవరి సత్తా ఏంటో తెలుస్తుందని, అంత వరకు కాంగ్రెస్ నాయకులు ఎదురుచూడలని బిఆర్ఎస్ మండల నాయకుడు సులెగమ వెంకట్ నర్సిములు అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కోస్గి పట్టణంలో నిన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించినటువంటి మీడియా సమావేశంలో కేటీఆర్‌ని స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పిటిసిగా పోటీచేసి గెలువాలని సవాల్ చేయడం వారి అహంకారా నికి నిదర్శనమని అన్నారు. ప్రతి సవాల్ గా బిఆర్ఎస్ నాయకునిగా స్పందిస్తూ నామినేటెడ్ పోస్టులు అనుభవిస్తూ ఏ ఒక్క రోజు కూడా ప్రత్యక్ష ఎన్నికల్లో పాల్గొని గెలవని నాయకులు కూడా కేటీఆర్ గురించి మాట్లాడడం హాస్యస్పద మని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ముందుగా స్థానిక ఎన్నికల్లో గ్రామాలలో వార్డుమెంబర్, సర్పంచ్‌లుగా గెలుపొంది సత్తా నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.

## ఈనెల 20న పీయూలో మేధో సంపతి హక్కుల పై ఒరియంటేషన్ ప్రోగ్రాం - ఉపకులపతి ఆచార్య జి ఎన్ శ్రీనివాస్



**మహబూబ్ నగర్ పీయూ మేజర్ న్యూస్ :** బుధవారం పరిపాలన భవనంలో ఉప కులపతి ఆచార్య జి ఎన్ శ్రీనివాస్ రిజిస్ట్రార్ ఆచార్య చెన్నప్పతో ఐ క్యూ ఏ సీ డైరెక్టర్ డాక్టర్ మధుసూదన్ రెడ్డిలతో కలిసి లిఇంటర్నల్ క్వాలిటీ అస్సూరెన్సు సెల్ లిఆధ్వర్యంలో ఈనెల 20న మేదోసంపతి హక్కులు- డిజిటల్ శకం అనే అంశం పై జరిగే ఒరియంటేషన్ ప్రోగ్రాం బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ ,నూతన ఆవిష్కరణలపై ఏ విధంగా పేటెంట్ హక్కులు నమోదు చేసుకోవచ్చో, అందులో ఎదురయ్యే సవాళ్లు మరియు పరిష్కారం మార్గాలకు ఈ ఓరియెంటేషన్ ప్రోగ్రాం ఎంతో ఉపయోగంగా ఉంటుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య వక్త గా డాక్టర్ శంకర్ రావు ముంజం హాజరుకానున్నారని అన్నారు. కార్యక్రమంలో చైర్మన్ డాక్టర్ చంద్ర కిరణ్ ,వైస్ ప్రిన్సిపల్ డా కృష్ణయ్య, కో కన్వీనర్ డాక్టర్ మధు మోటమర్రి ,ఫార్మసి ప్రిన్సిపల్ రవికాంత్ ,క్రైటీరియా కోఆర్డినేటర్లు డాక్టర్ కరుణాకర్ రెడ్డి , డాక్టర్ శ్రీధర్ రెడ్డి ,డాక్టర్ ఈశ్వర్ కుమార్ , గాలన్న పాల్గొన్నారు.

## సేవలాల్ జయంతి వేడుకలకు మిడ్జిల్ మండల నూతన ఉత్సవ కమిటీ ఎన్నిక



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రంలోని 18 తండాల బంజారా నాయకులు అందరూ కలిసి రంగ రంగ వైభవంగా జరిగే సంత్ శ్రీ శ్రీ సేవలాల్ మహారాజ్ జయంతి కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షుడిగా లక్ష్మణ్ పవర్ (కాటోని గడ్డ తండా), అధ్యక్షుడిగా శ్రీనివాస్ నాయక్ (తుల్జనా యకుని తండా), ఉపాధ్యక్షుడిగా 1 తారా సింగ్ నాయక్ (గోగ్యతండా), ఉపాధ్యక్షుడిగా 2 విజయ్ రాథోడ్,(మిడ్జిల్) ప్రధాన కార్యదర్శి 1 నరేష్ నాయక్,(మార్ల బాయ్ తండా), ప్రధాన కార్యదర్శి 2 కరాటే లక్ష్మణ్,(తమడ కుంట తండా) కార్యదర్శి 1 శ్రీను నాయక్,(మర్లా బాయ్ తండా) కార్యదర్శి 2 భాస్కర్ నాయక్, (పెద్ద గుండ్ల తండా)సభ్యులు 1 శ్రీకాంత్ నాయక్,(మార్లా బాయ్ తండా) సభ్యులు 2 చందు నాయక్, (మర్ల బాయ్ తండా)పూజారి బొట్టు లక్ష్మణ్, గిరిజన నాయకులు, శంకర్ నాయక్, ఈదుల బాయ్ తండా పూజారి దేలా,మాజీ సర్పంచ్ మాత్రు నాయక్, మాజీ ఉపసర్పంచ్ తిరుపతి రాథోడ్, మాజీ ఉపసర్పంచ్ శ్రీను నాయక్,గోపాల్ నాయక్,రాజు నాయక్, రమేష్ నాయక్, మల్లేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా తిరుమలనాథస్వామి ఉత్సవాలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని తిరుమలనాథ స్వామి వారి ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా స్వామివారికి దీప, దూప, నైవేద్యాలతో పూజ కైంకర్యాలు శాస్త్రోక్తంగా పూజారులు నిర్వహించారు. రాత్రికి దయపంతులపల్లి పంతులు రాఘవేంద్ర చారి ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు జరుగుతాయి. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు మాడెమోని నరసింహులు, గోపాల్ గౌడ్, కాకర్ల పహాడ్ సంతోష్ రెడ్డి, గండు తిరుపతయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు రాజు, ఆంజనేయులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### అర్చకుడు రంగరాజన్ ను పరామర్శించిన ప్రతినిధి బృందం



**ఆత్మకూర్, మేజర్ న్యూస్:** చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్ ను వనపర్తి జిల్లా ధూప దీప నైవేద్యం అర్చక సంఘం ప్రతినిధి బృందం బుధవారం ఆయన స్వగృహంలో పరామర్శించారు. రంగరాజన్ పై ఇటీవల జరిగిన దాడిని వారు ఈ సందర్భంగా ఖండించారు. ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రామరాజ్యం పేరిట హింసాత్మక చర్యలకు పాల్పడితే ఉపేక్షించమని స్పష్టం చేశారు. చిలుకూరు ఆలయం వద్ద భద్రతను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారి సందర్భంగా కోరారు. ప్రధాన అర్చకుడు రంగరాజన్ ను కలిసిసంఘీభావం తెలిపిన వారిలో రాష్ట్ర ధూప దీప నైవేద్యం అర్చక సంఘం అధ్యక్షులు వాసుదేవ శర్మ, జిల్లా అధ్యక్షులు పీవీ లక్ష్మీకాంతాచార్యులు, జిల్లా సలహాదారులు శ్రీహరిఆచార్య, జిల్లా కోశాధికారి శ్రీధర్ జోషి, జిల్లా సభ్యులు జూరాల రవి, అర్చకులు ఉన్నారు.

## కొంకలపల్లి గ్రామ వ్యక్తి అదృశ్యం, భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొంకలపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి కనిపించకుండా పోయిన సంఘటన జరిగింది. స్థానిక రేవల్లి ఏ ఎస్ ఐ మలయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొంకలపల్లి గ్రామకిని చెందిన తులసి రాముడు 40 సంవత్సరాల వ్యక్తి ఇంటి నుంచి ఇనెలా 8 తేది సాయంత్రం జిల్లా కేంద్రం వనపర్తి కి వేళ్లి తిరిగి రాలేదు అని అతని భార్య తులసి మమతా పిర్యాదు చేసినట్టు తెలిపారు. ఈ దంపతులకు 15 సంవత్సరాల క్రితం వివాహం కాగా వారికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారని, మమతా తన భర్త కనిపించకుండా పోయిన ప్పటి నుండి గ్రామంలో ఉన్న రాముడు మిత్రుల వద్ద, బంధువుల వద్ద, తెపిసినా చోట్ల వేదకగా ఎక్కడ ఆచూకీ లభించక పోవడం తో బుధవారం మమతా పోలిస్ స్టేషన్ కు వచ్చి పిర్యాదు చేయడంతో ఏ ఎస్ ఐ మల్లయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## విజయ్ కుమార్ గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా శివ పూజలు.



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ పట్టణంలోని రూబీ గార్డెన్ దగ్గరలో విజయ్ కుమార్ గురుస్వామి ఆధ్వర్యంలో గురు స్వామి బొజ్జన్న నివాసంలో బుధవారం శివ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శివలింగానికి అభిషేకాలు చేస్తూ పూజలు, భజనలు చేస్తూ కార్యక్రమన్ని నిర్వహించారు, అనంతరం బిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. శివాస్వాములు శివ పాటలతో భజనలు చేశారు. పూజా కార్యక్రమంలో శివ గురు స్వాములు, రామన్ గౌడు, కొండకింది మాధవరెడ్డి, మూర్తి, శివ స్వామి, సురేష్ స్వామి, రామ్ కోటి, రాముడు, శివ స్వాములు గోపీ చారి, వెంకటేష్, రానా నిరంజన్, గౌరీ శంకర్, శివ, శ్రీకాంత్, చంటి మల్లేష్, తదితర స్వాములు పాల్గొన్నారు.

## శ్రీశైలానికి పాదయాత్రగా బయలుదేరిన శివస్వాములు..



**కోస్గి మేజర్ న్యూస్:** శివమాలలు ధరించి నిష్ఠ పూజలతో మండల దీక్షలు చేపట్టిన శివస్వాములు శ్రీశైలానికి పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. బుధవారం కోస్గి పట్టణంలోని మంజునాథ ఆశ్రమానికి చెందిన సుమారు 20 మంది శివస్వాములు పాదయాత్రగా తరలివెళ్లారు. గురుస్వాముల నీలి చంద్రశేఖర్,చెక్ పోస్ట్ వెంకటేష్,బీడీల శ్రీకాంత్ ల ఆధ్వర్యంలో స్థానిక నీలకంఠ స్వామి దేవాలయంలో ఇరుముడి కట్టుకొని పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. మంజునాథ ఆశ్రమ శివస్వాములు ప్రతి ఏడాది కాలి నడకన తరలివెళ్లారు. ఈసందర్భంగా శివస్వాములు వెంకట్ రాములు, ఆకాష్,చారి, ఆదిత్య, రాజేష్, సత్యం, అశోక్ ,నరేష్ తదితరులు ఉన్నారు.

### గడ్డంపల్లిలోమండల స్థాయి క్విజ్ కాంపిటీషన్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల పరిధిలోని గడ్డంపల్లి గ్రామంలో వండర్స్ థాట్ యూత్ ఆధ్వర్యంలో తెలకపల్లి మండల స్థాయి క్విజ్ కాంపిటేషన్ నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి ఎంపీహెచ్ఎస్ గడ్డంపల్లి ద్వితీయ బహుమతి ఎం జె పి టి బి హెచ్ ఎస్ తెలకపల్లి గెలుపొందాయి ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు గ్రామ నాయకులు వెంకటస్వామి, ఏ. ప్రకాష్,శంకర్ రెడ్డి శివకాశి మరియు వండర్స్ థాట్ సభ్యులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

### బలవంతపు భూసేకరణను తక్షణం ఆపాలి సిపిఎం జిల్లా కార్యదర్శి జి వెంకటరామిరెడ్డి



**మక్తల్ మేజర్ న్యూస్ :** నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి అవసరమైన భూములను సేకరించుటకు రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పద్ధతి సరైంది కాదని సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం మక్తల్ మండల పరిధిలోని కాట్రేపల్లి గ్రామాన్ని సిపిఎం బృందం వెళ్లి ప్రభుత్వం తీసుకుంటానన్న భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మక్తల్ మండలంలోని కాట్రేపల్లి, ఊట్కూరు మండలం తిప్రాస్ పల్లి , బాపూర్, దామరగిద్ద మండలం బాపనపల్లి, తాండలలో రెవెన్యూ పోలీస్ సిబ్బంది సర్వే అధికారులను తీసుకొచ్చి రైతుల పొలాలలో జెండాలు పాతి రైతులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. చట్టాలను గౌరవించి అమలు చేయాల్సిన అధికారులే చట్టాన్ని ఉల్లంఘించి భూ యజమానులను గృహనిర్బంధంలో ఉంచి, భౌతిక దాడులకు పాల్పడి న ఘటనలు సిపిఎం పరిశీలన బృందం దృష్టికి వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గోవిందరాజ్, రైతులు రాజు, వెంకటేష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

### అమర జవాన్ల త్యాగాలను స్మరించుకుందాం



**మక్తల్ మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 14 ని వీర జవాన్ల దినోత్సవంగా జరుపుకుని అమర జవాన్ల త్యాగాలను స్మరించుకుందామని విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు కే. సత్యనారాయణ గౌడ్, పాలమూరు జిల్లా భజరంగ్ దళ్ సప్తయిక్ మిలన్ సంయోజక్ పి.భీమేష్ అన్నారు. ఈ సందర్భంగా మక్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 14 ని అమరవీరుల దినోత్సవంగా జరుపుకుందామని గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు కే. సత్యనారాయణ గౌడ్, పాలమూరు జిల్లా భజరంగ్ దళ్ సప్తయిక్ మిలన్ సంయోజక్ పి.భీమేష్ మాట్లాడుతూ... ప్రేమికుల రోజు ను పాశ్చాత్య దేశాల విష సంస్కృతి విడనాడాలని సూచించారు. ఫిబ్రవరి 14 న పుల్వామా దాడిలో దేశం కోసం వీరమరణం పొందిన ఆర్మీ జవాన్లను స్మరించుకుని వారికి ప్రతి ఒక్కరూ నివాళలు అర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ ప్రఖండ సంయోజక్ రాహుల్, పట్టణ ప్రముఖ్ మూర్తి, పట్టణ సహ ప్రముఖ్ రామాంజనేయులు, గోరక్ష ప్రముఖ్ నాగరాజ్, గోరక్ష సహ ప్రముక్ అక్షయ్, నవీన్, అంజి, శివ, ఆనంద్,బజరంగ్ దళ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే క్రిమినల్ కేసులు ఆత్మకూర్ తహాసిల్దార్ చాంద్ బాషా



**ఆత్మకూర్, మేజర్ న్యూస్:** ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక రవాణా చేసినా, డంపింగ్ చేసినా క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు జిల్లా ఉన్నతాధికారులు ఆదేశించినట్లు ఆత్మకూర్ తహాసిల్దార్ చాంద్ బాషా తెలిపారు. బుధవారం సూర్య విలేకరితో తహాసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు విరుద్దంగా ఇసుక తరలింపు, విక్రయం చేసిన వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలోని తిప్పడంపల్లి, రేచింతల ఇసుక రీచ్ ల నుండి అనుమతి లేకుండా ఇసుకను తరలించడం, అక్రమంగా నిల్వ చేయడం వంటి కార్యకలాపాలను నిరోధించేందుకు రెవెన్యూ, పోలీస్, మైనింగ్ శాఖలు సమిష్టిగా మూకుమ్మడి ప్రత్యేక దాడులు నిర్వహిస్తుందన్నారు. అక్రమ రవాణా చేసే వారిపై ప్రివెన్షన్ ఆఫ్ డ్యామేజ్ టు పబ్లిక్ ప్రాపర్టీ(పీడీపీపీ) చట్టం, మైన్ అండ్ మినరల్స్ చట్టం ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రభుత్వ అనుమతులు ఉన్నవారి కి మ్రామే ఇసుక రవాణా చేయడానికి, విక్రయించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇతరులెవరైనా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇసుక అక్రమ రవాణా గురించి తెలిసిన ప్రజలు డయల్ 100కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తహాసిల్దార్ ఈ సందర్భంగా కోరారు.

## కేసరి కళా వేదిక అధ్యక్షులుగా తగిలి వెంకటపతి



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నూతనంగా కేసరి కళా వేదిక ను ఏర్పాటు చేసినట్లు ఈ వేదిక నూతన అధ్యక్షుడు నాటక కర్త వెంకట పతి ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షులుగా తగిలి వెంకటపతి ,ప్రధానకార్యదర్శిగా వనపట్ల సుబ్బయ్య, ఉపాధ్యక్షులుగా సింగం విజయ్ గౌడ్, ఎదిరెపల్లి కాశన్న, కార్యదర్శిగా తగిలిరాంచెందర్, కోశాధికారిగా ముచ్చర్ల దినకర్, కార్యవర్గ సభ్యులుగా, జయమ్మ, బాబుమియ్య,, నరేందర్, మహమ్మద్ ఖాజా తదితరులను ఎన్నుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. కేసరి కళా వేదిక ద్వారా సంగీతం నృత్యం పాటలు నాటకం సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజలకు సామాజిక చైతన్యం అందిస్తామని నెలనెలకు కార్యక్రమాలు నిర్వహిస్తామని, కళా వేదిక ను రిజిస్టర్ చేశామని రి.నెం.53/2025 గా వచ్చిందని అధ్యక్షుడు తగిలి వెంకటపతి తెలిపారు.

## వేరుశనగ గరిష్ట ధర 6679.





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం వేరుశనగ గరిష్ట ధర 6779, మధ్యంతర ధర 5870, కనిష్ట ధర 4270 ధర పలికింది, మార్కెట్ యార్డులో 96 మంది రైతులు 941 క్వింటాల వేరుశనగను విక్రయించడం జరిగింది, వ్యవసాయ మార్కెట్ యార్డు ఆధ్వర్యంలో రైతులకు మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేశారు, త్రాగునీటి సదుపాయం కల్పించారు. రైతులు తమ తమ ధాన్యాన్ని తేమశాతం లేకుండా ఆరబెట్టుకొని నాణ్యతగా మార్కెట్ యార్డ్ కు తీసుకురావాలని మార్కెట్ చైర్మన్ ఉమా మనీలా సంజీవ్ యాదవ్ తెలిపారు. తూకాల్లో ఎలాంటి అవకతవకలు లేకుండా ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని మార్కెట్ అధికారులకు సూచించారు, రైతులను మోసం చేస్తే చర్యలు తప్పవని వ్యాపారస్తులకు హెచ్చరించారు.

## తండ్రికి తగ్గ తనయుడు డాక్టర్ యశ్వంత్.







**అచ్చంపేట మేజర్‌న్యూస్:** గత మూడు రోజులుగా అచ్చంపేట పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండవ విడత మెగా సర్జికల్ క్యాంపు విజయవంతంగా సాగుతుంది. నియోజకవర్గంలోని పేదలు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పిలుపుమేరకు ఈ సర్జికల్ పేదలు వినియోగిం చుకుంటున్నారు. అందులో భాగంగా బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న మెగా సర్జికల్ క్యాంపులో తండ్రికి చేదోడు వాదోడుగా డాక్టర్ వంశీకృష్ణ తనయుడు డాక్టర్ యశ్వంత్ ఇట్టి మహా యజ్ఞంలో పాల్గొని, తనవంతుగా సర్జరీలు చేసి తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకున్నాడు.

## పోమాలలో టిబి క్యాంప్



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కృష్ణ,టిబి నివారణ అధికారి డాక్టర్ మల్లికార్జున్ ఆదేశాల మేరకు,మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పోమాల్ గ్రామంలో ఎస్సిఎఫ్(క్షయ),ఎక్రే క్యాంపు నిర్వహించారు. ఈక్యాంపులో మొత్తం54 మందికి పరీక్షించి అందులో 13మందికి తెమడ పరీక్షలు ముగ్గురికి నాట్ పరీక్ష చేయడం జరిగింది, టిబి పరీక్షల నిర్వాహకులు రాజ్ తెలియజేశారు. ఈకార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది శ్రీనివాసులు,భవానిసింగ్ శరభ లింగం. ఏఎన్ఎంలు రమాదేవి, అలవేలు. లక్ష్మి, భాస్కర్, వాహబ్, శ్రీను, పంచాయతీ కార్యదర్శిలు, రాజేందర్ రెడ్డి, క్రాంతి కుమార్, ఆశ కార్యకర్తలు మంజుల, అంజమ్మ, లక్ష్మీదేవి, సమంత. గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సయ్యద్ ఖాజా జిందా షా వలి దర్గా ఉత్సవాలు



వెల్దండ. మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో ని సయ్యద్ ఖాజా జిందా షా వలి దర్గా ఉత్సవాలు ఈ నెల 13 వ తేదీ గురువారం గందోత్సవంతో ప్రారంభమవుతాయని నిర్వాహకులు బుధవారం తెలిపారు. 14 శుక్రవారం దీపారాధన ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు దర్గా ముజఫర్ కమిటీ కార్య నిర్వాహకులు మహమ్మద్ శంషుద్దీన్, మహమ్మద్ ఇలియాజ్‌లు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రతి సంవత్సరం జిందా షావలి దర్గా ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఉత్సవాలకు భక్తులు పెద్ద ఎత్తున హాజరవుతారని ఈ సంవత్సరం కూడా దర్గా ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో. వ లియోద్దీన్. మహమ్మద్ పరీదు, సాదిక్. ఇలియాస్. మేరాజ్. ఘూరాన్. తదితరులు ఉన్నారు.

## మండలంలో ముగిసిన సామాజిక తనిఖీ గ్రామ సభలు : ఏపీవో లక్ష్మయ్య



**చారకొండ, మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామాలలో చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ బృందం ఆధ్వర్యంలో గ్రామాలలో చేపట్టిన పనులను పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా ఏపీ ఓ లక్ష్మయ్య మాట్లాడుతూ గత సంవత్సరం 2023 ఏప్రిల్ నుండి మార్చి 24 వరకు గ్రామాల్లో నిర్వహించిన వివిధ పనులపై ఆడిట్ నిర్వహించారు. బుధవారం మండలంలోని చారకొండ మర్రిపల్లి, గైరాన్ తండా, కమల్‌పూర్, తిమ్మాయపల్లి, ఎర్రవెల్లి గ్రామాల్లో సామాజిక తనిఖీ గ్రామ సభలు నిర్వహించారు. గురువారం మండలంలోని మర్రిపల్లిలో ఎమ్మార్సీ భవనంలో మండల ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏపీవో లక్ష్మయ్య తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ విద్యాధరి రెడ్డి ఆర్ పి నరసయ్య, పంచాయతీ కార్యదర్శులు గణేష్, రవిశంకర్, శ్రీను, టిఏలు, ఎఫ్ఏలు ఉపాధిహామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగమేళాలో 20 మంది విద్యార్థుల ఎంపిక



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల అటానమస్‌లో శ్రీకార్తికేయ సెక్యూరిటీ సర్వీస్ సహకారంతో కళాశాల తెలంగాణ స్కిల్ నాలెడ్జ్ సెంటర్, మరియు ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో బుధవారం జాబ్మేళా నిర్వహించారు. 170 మంది అభ్యర్థులు పాల్గొనగా,20 మంది విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు.ఎంపికైనటువంటి అభ్యర్థులను ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి రాజేంద్రప్రసాద్, టీఎస్‌కేసి కోఆర్డినేటర్ డా. హరిబాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ మరియు టిఎస్‌కేసి కమిటీ మెంబర్స్, టిఎస్‌కేటిఎస్‌కేసి మెంటర్ పి స్వరూప పాల్గొనారు.

## ఎమ్మెల్యే జిఎమ్ఆర్ నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభం



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం దుప్పల్లి గ్రామంలో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన దుప్పల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమం లోమండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కరాటే శ్రీను,గ్రామ అధ్యక్షులు శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపి మహాదేవ్ గౌడ్, నాగరాజు యాదవ్, యువకులు, గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం



**గోపాలపేట మేజర్‌న్యూస్:** గోపాలపేట మండల కేంద్రంలో గోరావత్ రవి (40) అదృశ్యమైనట్లు హెడ్ కానిస్టేబుల్ రాజు తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల మండలం దేవుని గుట్ట తండాకు చెందిన గోరావత్ రవి మండల కేంద్రంలోని గోప్యయ నాయకతో ఇటుక పెళ్ళ బట్టి దగ్గర కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు అయితే మంగళవారం అర్ధరాత్రి చెప్పకుండా ఎక్కడనో వెళ్లిపోయాడని ఆచూకీ కోసం వెతకగా దొరకలేదని భార్య శారద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన కాట మోని శంకరమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఈ విషయాన్ని మాజీ సర్పంచి లోకా రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఎమ్మెల్యే ఆదేశానుసారం ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలారెడ్డి ద్వారా ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం కింద ఆ కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో కందూరి చంద్రయ్య యాదవ్ శేఖర్ రెడ్డి గంధం వంశీకృష్ణ బిగ్గి ఎల్లయ్య ముచ్చుమారి వెంకటయ్య నాగశేషి రామచంద్రయ్య కందూరి తిరుపతయ్య యాదవ్ నక్క రాములు తదితరులున్నారు.

## క్షేత్ర పర్యటనకు వెళ్లిన శ్రీ సాయి స్కూల్ విద్యార్థులు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణ పేట జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి స్కూల్ 9 వ తరగతి విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా అన్నూర్ లోని వరి పొలంలో కలుపు తీయుట స్వయంగా తిలకించారు. విద్యార్థులు స్వయంగా కూలీలతో పాటు పొలంలో దిగి వరి నాటు లో కలుపు తీసే ప్రయత్నం చేశారు. వరి పంట గురించి అక్కడ ఉన్న రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సాయిలీల,ఉపాధ్యాయులు బలప్ప సురేందర్ గౌడ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**వనపర్తిటౌన్ మేజర్‌న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలో 20వ వార్డులో మరణించిన మున్నీ బేగం కుటుంబానికి 5,000 రూపాయల ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి వనపర్తి పట్టణంలో 20వ వార్డు కు చెందిన మున్నీ బేగం ఈరోజు మరణించడం జరిగింది స్థానిక మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేశారు టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ వార్డు నాయకులు కలిసి మరణించిన మున్నీ బేగం మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## రాజాపూర్ లో సెక్షన్ 1104 జెండా ఆవిష్కరణ.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండల కేంద్రము నందు టి.ఈ.ఈ 1104 జడ్చర్ల డివిజన్ ఆధ్వర్యంలో యూనియన్ స్థాపించి 75 సంవత్సరము పూర్తి చేసుకున్న సందర్భంగా ప్లాటినం జూబ్లీ ఇయర్ (1950-2025) సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నవబ్ పేట, బాలనగర్, రాజాపూర్ సభ్యులు జడ్చర్ల డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## రిజిస్టర్‌లో ఫుల్, తరగతి గదిలో నిల్



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండలంలోని ముదిరెడ్డిపల్లి గ్రామంలో అంగన్వాడీ సెంటర్ రిజిస్టర్ లో 28 పిల్లల సంఖ్య ఉండగా,తరగతి గదిలో 6 మంది ఉన్నారు. బీహార్ యుపీ 3.గ్రామస్తులు 3.ఆశ వర్కర్ గత ఆరు నెలలుగా రిటైర్మెంట్ అయిందని,అంగన్వాడి టీచర్ మీటింగ్ కి వెళ్లిందని మాది ఊరు కాదు వేరే ఊరుందని ప్రస్తుత కేర్ టేకర్ అన్నారు.జడ్చర్ల సిడిపిఓ ఆఫీసర్ స్పందించి ఆయా భర్తీ చేసి పిల్లల సంఖ్య గురించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు తెలిపారు.

## రైతు మహా ధర్నాను విజయవంతం చేయండి

### - మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఈనెల 18న ఆమనగల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించ తలపెట్టిన "జంగ్ సైరన్" రైతు మహా ధర్నా ను విజయవంతం చేయాలని మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ పిలుపునిచ్చారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఎగ్గొట్టిన రైతు వ్యతిరేక కాంగ్రెస్ సర్కారుపై తిరుగుబాటు మొదలైందన్నారు, రైతు మహా ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు హాజరవుతున్నట్లు తెలిపారు, రైతులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఉప్పల వెంకటేష్ కోరారు.

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

### - దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి



**అడ్డాకుల, మేజర్‌న్యూస్:** రానున్న స్థానికసంస్థల ఎన్నికలల్లో బారాస అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి సత్తా చాటాలని దేవర్ కద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం అడ్డాకుల మండల పరిధిలోని పెద్ద మునగాల చెడ్ లో మాజీ జడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలకు హాజరైన సందర్భంగా ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రిజర్వేషన్లతో సంబం ధం లేకుండా అందరూ కలిసికట్టుగా కాంగ్రెస్ చేసిన మోసాలను వివరించా లని, కాంగ్రెస్ మేనిఫెస్టోను పట్టుకొని ఇంటింటికి తిరిగి అమలు చెయ్యని పథకాల గురించి వివరించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన అబద్ధాలను ప్రజలకు వివరించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, మాజీ జడ్పి కోఆప్షన్ సభ్యుడు మహమూద్, మండల బారాస అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, రమేష్ గౌడ్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యుడు ఖాజాగోరి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల అటానమస్‌లో శ్రీకార్తికేయ సెక్యూరిటీ సర్వీస్ సహకారంతో కళాశాల తెలంగాణ స్కిల్ నాలెడ్జ్ సెంటర్, ప్లేస్మెంట్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా 170 మంది అభ్యర్థులు పాల్గొనడం జరిగింది..20 మంది ఎంపిక కావడం జరిగింది. ఎంపికైనటువంటి అభ్యర్థులను ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి రాజేంద్రప్రసాద్ మరియు టీఎస్‌కేసి కోఆర్డినేటర్ డా. హరిబాబు అభినందించడం జరిగింది. భాగంగా కళాశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ మరియు టిఎస్‌కేసి కమిటీ మెంబర్స్, టిఎస్‌కేటిఎస్‌కేసి మెంటర్ పి స్వరూప పాల్గొనడం జరిగింది.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే తుడి మేఘరెడ్డి





**రేవల్లి మేజర్‌న్యూస్:** వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘరెడ్డి బుధవారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. అలాగే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పర్యటనలో మొదట తలుపునూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన మత్స్యకారుల సంఘం భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రం రేవల్లీలో తహసిల్దార్ కార్యాలయంలో అర్హులైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, కళ్యాణ చెక్కులు అందజేసి, నాగపూర్, రేవల్లి, బండరాయి పాకుల, శానాయిపల్లి గ్రామాలలో అంతర్గత మట్టి రోడ్లను సీసీ రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధి చేసేందుకు బుధవారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలన్నీ కుదేలయ్యాయనీ, నేడు గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం, రేషన్ కార్డుల కోసం వేలాదిగా దరఖాస్తులు ఇస్తున్నారని నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్లు రేషన్ కార్డులు మంజూరు చేసి ఉంటే ప్రజలు ఇంత ఇబ్బందులు పడేవారు కాదన్నారు. ఎస్సీ కాలనీలా బలోపే దానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని ఈ క్రమంలోనే ప్రభుత్వం మంజూరు చేసిన నిధులకు సంబంధించిన అభివృద్ధి పనులకు తాను ప్రారంభాలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.గ్రామాలలో ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణం బేస్మెట్ లెవెల్ లో ఉన్న ఫోటోలను ఆన్లైన్లో అప్లోడ్ చేసిన నాలుగు, ఐదు రోజులు లక్ష రూపాయలు నిధులు వారి వారి ఖాతాలలో జమవుతాయని ఎమ్మెల్యే తెలిపారు.ఎమ్మెల్యే గ్రామ గ్రామాన మహిళలతో గ్రామస్తులతో పలు విషయాలు మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకున్నారు.అందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ ఇందిరమ్మ రాజ్యంలో ఎవరు ఇబ్బంది పడకుండా ఉంటారని ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందుతాయని ఆయన వారికి భరోసా కల్పించారు.మండలంలోని ఎస్సీ సబ్ ప్లాన్లో మొత్తంలో 93 లక్షల నిధుల మంజూరైన్నారు. పలు సమస్యలపై గ్రామస్తులు ఎమ్మెల్యేకు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వాడల పర్వతాలు, సత్యశిలా రెడ్డి పార్టీ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బిజెపి పోటీకి సిద్ధం : బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఎడ్ల బాలవర్ధన్ గౌడ్



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** రాబో స్థానిక సంస్థల ఎన్నికలలో జడ్చర్ల మండలంలోని అన్ని గ్రామాల నుండి బిజెపి అభ్యర్థులు పోటీలో ఉంటారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఎడ్ల బాలవర్ధన గౌడ్ , పార్టీ మండల అధ్యక్షుడు రమేష్ జి తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బుధవారం మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. జడ్చర్ల రూరల్ మండలానికి సంబంధించి స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ పార్టీ తరుపున అన్ని గ్రామాలలో సర్పంచ్ లు, ఎంపీటీసీ స్థానాలకు సైతం పోటీ చేయాలనీ మండల కమిటీ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొన్నారు. ప్రజలు బీజేపీ పార్టీకి పూర్తి అనుకూలంగా ఉన్నారని అభిప్రాయపడ్డారు. కచ్చితంగా పోటీలో తమ పార్టీ అభ్యర్థులు ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కిసాన్ మోర్చా నాయకులు బాలకృష్ణ , జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి , శ్రీనివాస్ గౌడ్, మల్లేష్ యాదవ్, ముఖ్య మండల నాయకులు పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించండి : కేంద్ర మంత్రికి ఎంపి.డికె.అరుణ వినతి



**నారాయణపేట జిల్లాప్రతినిధి మేజర్‌న్యూస్:** గిరిజన ఆరాధ్యుడు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతికేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని– ఢిల్లీలో కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను పాలమూరు ఎంపీ. డి కే అరుణ ఇతర ఎంపీలతో కలిసి విజ్ఞప్తి చేశారు.సంత్ సేవాలాల్ జయంతిని దేశ వ్యాప్తంగా అదికారికంగా నిర్వహించా లని కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ భేటీలో కార్యక్రమంలో ఎంపి. అరుణతో పాటు ఎంపిలు రఘునందన్ రావు, కొండావిశ్వేశర్ రెడ్డి, గడ్డం నాగేష్ , మాజీ ఎంపీ సీతారాం నాయక్, పార్టీ ఎస్టీ మోర్చా నేతలు పాల్గొన్నారు.

## ప్రేమికుల రోజున అడ్డుకుంటాం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** బజరంగ్దళ్ ఆధ్వర్యంలో నారాయణపేట నగరంలో ప్రేమికుల రోజును అడ్డుకుంటామని బజరంగ్దళ్ ప్రేమికులకు వ్యతిరేకం కాదని ఆ ఒక్క రోజుకు మాత్రమే వ్యతిరేకమని అన్నారు 2019 ఫిబ్రవరి 14 రోజు పుల్వామా దాడులు జరిగి మన సైనికులు 40 మంది చనిపోయిన రోజు మనం బాధపడాల్సిన రోజు అని అన్నారు కాదు అని యువత ప్రేమికుల రోజు పేరుతో వచ్చి పార్కుల వెంబడే రోడ్లపై తిరగడం సరైనది కాదు అని అన్నారు అలాంటి వారిని కచ్చితంగా బజరంగ్దళ్ అడ్డుకుంటుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ పాలమూరు జిల్లా ఉపాధ్యక్షులు శ్రావణ్ కుమార్ నగర విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి కడుదాస్ ప్రవీణ్ బజరంగ్దళ్ నారాయణపేట మండలాధ్యక్షుడు రాఘవేంద్ర నగర అధ్యక్షుడు నీరటి వెంకటేష్ విద్యార్థి ప్రముఖ రితీష్ ఒక ప్రకటనలో తెలిపారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
నారాయణపేట జిల్లా : ఊట్కూర్, మరికల్, ధన్వాడ, మద్దూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757